సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
సోమవారం,25 మార్చి 2024



# జనసేనకి మాజీ మేయర్ సరోజ రాజీనామా!

**- మనోహర్ టీడీపీ కోవర్ట్ - బీసీలకు జనసేనలో స్థానం లేదు**



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాకినాడ నగర మాజీ మేయర్ పోల్సపల్లి సరోజ రాజీనామా చేశారు. జనసేనలో బీసీలకు, కష్టపడే కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ సభ్యత్వానికి, రాష్ట్ర కార్యదర్శి పదవికి ఆమె రాజీనామాను జనసేనానికి లేఖ ద్వారా పంపారు. ఆదివారం స్థానికంగా విలేకరులతో సమావేశం నిర్వహించి ఆమె ఆవేదనను వెల్లబుచ్చారు. ఎన్నో కష్టనష్టాలను ఓర్చి జనసేనలో పనిచేశామని అందులో గుర్తింపు మాత్రం లేదన్నారు. జనసేనలో పార్టీ నాయకుడు నాదెండ్ల మనోహర్, ఆయన అనుచరగణం హరిప్రసాద్, చక్రవర్తి, కేకేలతో ఇబ్బందులు, అవమానాలు ఎదుర్కొన్నానన్నారు. బీసీలకు ఎనలేని అన్యాయాన్ని జనసేన చేస్తుందని, ఇంత జరుగుతున్నా పవన్ కళ్యాణ్ స్పందించకపోవడం దారుణమన్నారు. రాజమండ్రికి చెందిన గంటా స్వరూప భర్తతోపాటు పలువురు నాయకులు మరణించినా, వారిలో ధైర్యం కల్పనకు జనసేనాని పట్టించుకోకపోగా వారిని ఓదార్చిన దాఖలాలు కూడా లేవన్నారు. పార్టీ చిన్నాభిన్నం అవ్వడానికి మనోహరే కారణమని, ఆయన టీడీపీకి కోవర్టుగా పనిచేస్తున్నాడని చెప్పారు. జనసేన పార్టీలో కేవలం ఇప్పటివరకు ముగ్గురు బీసీలకు మాత్రమే అసెంబ్లీ సీట్లు కేటాయించారన్నారు. వేరే పార్టీలోకి చేరతామా,కాకినాడరూరల్‌నుండి స్వతంత్రంగా పోటీ చేస్తామాఅనే కార్యాచరణను త్వరలో తెలియజేస్తామని సరోజ చెప్పారు. జనసేన ఓటమికి అన్ని నియోజకవర్గాల్లో ప్రచారం చేస్తామని సరోజ, చెరియన్లు తెలిపారు.

# పవన్..కన్ఫ్యూజన్



- పవన్ పోటీ కాకినాడ ఎంపీగా లేదా పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగానా
- షా ఆదేశిస్తే కాకినాడ ఎంపీగా పోటీ చేస్తానన్న పవన్ కళ్యాణ్
- కాకినాడ ఎంపీ అభ్యర్థిగా ఉన్న తంగెళ్ల తాను సీట్లు మార్చుకుంటామంటూ వ్యాఖ్య
- పవన్ వ్యాఖ్యలతో క్యాడర్‌లోను అయోమయం
- పిఠాపురం నుండి పోటీ అని ప్రకటించినా.. ఎక్కడో తెలియని అయోమయం

**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పిఠాపురం నుండి పోటీ చేస్తానంటూ పవన్ కళ్యాణ్ ప్రకటించిన నేపథ్యంలో పిఠాపురం నియోజవర్గంలో అనేక రకాల అంచనాలు రాజకీయ సమీకరణలు శరవేగంగా మారిపోతున్నాయి. పవన్ కళ్యాణ్ అభిమానులు సైతం పిఠాపురంలో పవన్ కళ్యాణ్ పోటీ అంటూ ఊరు వాడా ప్రచారం చేస్తున్నారు. పవన్ పిఠాపురం నుండి అంటూ పైకి జనసైనికులు అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నా... ఎక్కడో ఒక తెలియని అయోమయ పరిస్థితి వారిని వెంటాడుతూ కనిపిస్తుంది అనడంలో సందేహం లేదు. కాకినాడ ఎంపీ సీటు కూడా జనసేనదేనని, కేంద్రమంత్రి అమిత్ షా ఆదేశిస్తే కాకినాడ నుంచి ఎంపీగా పోటీ చేస్తాను అంటూ పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు జన సైనికులను అభిమానులను మరింత అయోమయానికి గురి చేస్తున్నాయి. కాకినాడ ఎంపీ అభ్యర్థిగా తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ ఉంటారని, ఒకవేళ తాను ఎంపీగా పోటీ చేస్తే ఉదయ్ శ్రీనివాస్ నేను స్థానాలు మార్చుకుంటాము అంటూ చేసిన వ్యాఖ్యలు జన సైనికులను అయోమయంలో పడేస్తున్నాయి. ఇంతకు పవన్ పిఠాపురం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉంటారా లేక కాకినాడ ఎంపీ స్థానానికి పోటీలో ఉంటారా అన్న సందేహం జన సైనికులతో పాటు జిల్లా ప్రజల్లోనూ కలుగుతుంది. రాజకీయాల్లో స్పష్టత లేకపోతే గెలుపు అంత ఈజీ కాదు అన్నది నగ్న సత్యం. ఒక పార్టీకి అధినేతగా ఉండి కేడర్ కు స్పష్టమైన దిశ నిర్దేశం చేయాల్సిన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కన్ఫ్యూజన్‌కు గురవుతున్నారా... అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. పిఠాపురం ఎమ్మెల్యే గానైనా లేదా కాకినాడ ఎంపీగా నైనా పవన్ కళ్యాణ్ ని ఇప్పటికి సరైన స్పష్టత ఇవ్వకుంటే అది ఆయన విజయ అవకాశాలను దెబ్బతీస్తాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. గాజువాక, భీమవరం వంటి స్థానాల్లోనూ పవన్ కళ్యాణ్ చివరివరకు ఇలాంటి ఆస్పష్టత ధోరణితో వ్యవహరించడం వల్లే ఓటమికి గురయ్యారన్న విశ్లేషణలు బలంగా వినిపిస్తున్నాయి. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ పోటీ విషయం పక్కనబెడితే... ఇంతకు ఆయన తర్వాత ఆ పవర్ పిఠాపురం నియోజవర్గంలో ఎవరిది అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. టిడిపి అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ కూటమి ఇన్చార్జిగా వ్యవహరిస్తారంటూ ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఒకవేళ అదే జరిగితే క్షేత్రస్థాయిలో జనసేన కోసం పనిచేసిన జనసైనికుల భవిష్యత్తు ఏమిటి...? నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యలపై ఎవరిని కలవాలి...? పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసైనికులు బూత్ స్థాయిలో టిడిపి క్యాడర్‌తో కలిసి పని చేయగలరా...? ఇలాంటి ప్రశ్నలు ఆయా పార్టీల కార్యకర్తల నుండే వినిపిస్తున్నాయి. వీటన్నిటి పైన పవన్ కళ్యాణ్ సరైన స్పష్టత ఇవ్వకపోతే ఈ ఎన్నికల్లో నష్టమేనన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పార్టీ స్థాపించినప్పటి నుంచి పవన్ కళ్యాణ్ అనేక విషయాల్లో స్పష్టత లేకుండా కన్ఫ్యూజన్‌కి గురవుతున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అసలు ఎందుకు పవన్ ఇలా కన్ఫ్యూజన్‌కు గురవుతున్నారు...?

రాజకీయాల్లో ఒక పార్టీఅధ్యక్షుడికి క్లారిటీ లేకపోతే కింది స్థాయి కేడర్ కూడా మరింత అయోమయానికి గురయ్యే అవకాశాలు లేకపోలేదు. మరొక మూడు రోజుల్లో పవన్ కళ్యాణ్ పిఠాపురం నుండి ప్రచారం ప్రారంభిస్తారు అన్న ప్రచారం జోరుగా సాగుతుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా పిఠాపురం పర్యటనలో పవన్ కళ్యాణ్ తన క్యాడర్‌కు సరైన క్లారిటీ ఇచ్చి ముందుకు వెళితే సరైన ఫలితం ఉంటుంది అన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పవన్‌ను గెలిపిస్తామంటూ... మాజీ ఎమ్మెల్యే వర్మ ఇప్పటికే అనేకసార్లు ప్రకటించిన నేపథ్యంలో పిఠాపురం నియోజకవర్గ జనసేనలో పవన్ తర్వాత కిందిస్థాయి నాయకత్వం ఎవరిది...? పిఠాపురం నియోజకవర్గ జనసేనకు సైతం టిడిపి ఇన్చార్జ్ వర్మే నాయకత్వం వహించనున్నారా...? అన్న ప్రశ్నలు ఇప్పుడు జనసేన నాయకుల నుండి, జనసైనికుల నుండి బలంగా వినిపిస్తున్నాయి. ఎన్నికల సమీపిస్తున్న వేళ తమ అధినేత పవన్ కన్ఫ్యూజన్ కు గురి కాకుండా క్లారిటీ ఇవ్వాలని, నియోజకవర్గంలో పవన్ తర్వాత పార్టీ నాయకత్వ బాధ్యతలు తీసుకునే నాయకుడిపై పవన్ క్లారిటీ ఇస్తే మేము మరింత చురుగ్గా పనిచేస్తామని ఆ పార్టీ కార్యకర్తలు చెబుతున్నారు.

## ఆర్ & బి రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా పాపారావు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఏపీ రహదారులు, భవనాల (ఆర్&బి) శాఖ ఉద్యోగులుగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా చెల్లుబాని పాపారావు నియమితులయ్యారు. శనివారం రాత్రి మంగళగిరిలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ పాపారావుకు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పాపారావు ఒక ప్రకటనను ఆదివారం విడుదల చేశారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిధుల సహాయంతో పరిష్కరించి మన్ననలను పొందుతానని పాపారావు తెలిపారు. ఈ సందర్భంగా పాపారావుకు పలువురు ఉద్యోగులు అభినందనలు తెలిపి సత్కరించారు.

## మట్టల ఆదివారం సందర్భంగా బేతేస్థలో ప్రత్యేక ప్రార్థనలు

**- పురవీధుల్లో మట్టలతో ఉరేగింపు**





**రావులపాలెం, మేజర్ న్యూస్ :** యేరుషలేము వీధుల్లో యేసుక్రీస్తు ప్రయాణం చేసిన సందర్భంగా గుడ్ ఫ్రైడే ముందు వచ్చే ఆదివారాన్ని మట్టల ఆదివారంగా పిలుస్తారని రావులపాలెం బేతేస్థ ప్రార్థన మందిర దైవజనురాలు ఎన్.మేరీ ప్రియ, పాస్టర్ ఎన్.రక్షణ్ రాజా అన్నారు. బేతేస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ప్రధాన రహదారులు వెంబడి మట్టలు పట్టుకుని, దావీదు కుమారునికి జయము..జయము ప్రభు పేరట వచ్చువాడునే స్తుతింపబడునుగాక అంటూ నినాదాలు తీస్తూ సంఘ విశ్వాసులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మట్టల ఆదివారం పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బలియాగము కొరకు బలిపశువును ఊరేగించి బలిపీఠం వద్దకు తీసుకెళ్లునట్లు, యెరూషలేము వీధుల్లో యేసు ప్రభువు ఊరేగింపుగా ప్రయాణం చేసిన రోజునే మట్టల ఆదివారంగా జరుపుకోవడం జరుగుతుందని రక్షణ్ రాజా అన్నారు.

## టెలి కమ్యూనికేషన్ సలహా మండలి సభ్యులుగా మూడే సతీష్ కుమార్ నాయక్



**ఎటపాక, మేజర్ న్యూస్ :** కేంద్ర టెలి కమ్యూనికేషన్ సలహా మండలి సభ్యులుగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం బోజ్జిగుప్ప గ్రామానికి చెందిన బిజెపి యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూడే సతీష్ కుమార్ నాయక్ ను నియమించినట్లు టెలి కమ్యూనికేషన్ కేంద్ర డైరెక్టర్ దినేష్ చంద్ర ఉత్తర్వులు జారీ చేశారు. సతీష్ కుమార్ నాయక్ మాట్లాడుతూ బిజెపి పార్టీలో అంకితభావంతో పనిచేస్తుండడంతో భారత టెలి కమ్యూనికేషన్ సలహా మండలి సభ్యులుగా నియమించడం జరిగిందని, నాపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యత అప్పగించిన పార్టీ అధిష్టాన నాయకులకు, రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని ఆయన అన్నారు. సతీష్ నాయక్ కు స్థానిక బిజెపి నాయకులు, జిల్లా నాయకులు అభినందనలు తెలిపారు.

## ముమ్మరంగా వాహనాలు తనిఖీ



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరంలో ఆదివారం పోలీసులు వాహనాలు తనిఖీలు ముమ్మరంగా నిర్వహించారు. లైసెన్సులు, రికార్డులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్న సిబ్బందికి జరిమానాలు విధించారు. ఆదివారం వారపు సంత కావడంతో అధికంగా ప్రయాణికులను ఎక్కించుకొని తిరుగుతున్న ఆటోలు, ఇతర వాహనాలు పైన కేసులు నమోదు చేశారు. ఏజెన్సీ ప్రాంతాల నుండి గంజాయి, సారా అక్రమ రవాణా జరక్కుండా నిఘా ఏర్పాటు చేసినట్లు స్థానిక ఎస్సై మోహన్ కుమార్ తెలిపారు. త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో వాహనాలు తనిఖీలు ముమ్మరం చేసామని, నిబంధనలకు విరుద్ధంగా నడిపే వాహనాలు సీజ్ చేస్తామని ఎస్ఐ మోహన్ కుమార్ పేర్కొన్నారు.

## బీజేపీ లీడర్స్ ను కలిసిన అనందరావు



**అమలాపురం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయన్ని ఎన్‌డిఎ కూటమి బిజెపి-జనసేన-తెలుగుదేశం అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు సందర్శించి బిజెపి నాయకులను ఆదివారం కలిశారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు సాదరంగా ఆహ్వానించి దుస్సాలువతో సన్మానించడం జరిగింది. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఎన్డీఏ మిత్రపక్షాల అభ్యర్థులను గెలిపించవలసిందిగా కోరడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాడ సోంబాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి రామస్వామి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోణం సత్య వరప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు దూరి రాజేష్, బిజెవైఎన్ జిల్లా అధ్యక్షులు కొండేటి ఈశ్వర్ గౌడ్, బిజెపి అమలాపురం టౌన్ అధ్యక్షులు వెంపరాల భాస్కర్ శాస్త్రి బిజెపి సీనియర్ నాయకులు ఎర్రమెల్లి పాండురంగారావు, బీజేవైఎం ఆర్టీఐ సెల్ కన్వీనర్ అరిగేల తేజ వెంకట్, ఐదవ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వర్‌రావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మట్ట మహాలక్ష్మి ప్రభాకర్ రావు, బోర్ర ఈశ్వరరావు, రాయపు రెడ్డి సూరిబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వ్యక్తిగత మనో ఆరోగ్యంపై చైతన్య సదస్సు



**అల్లవరం, మేజర్ న్యూస్ :** స్థానిక బోనం వెంకట చలమయ్య ఇంజనీరింగ్ కళాశాల జాతీయ సేవా పథకం వారోత్సవాల ప్రత్యేక క్యాంపు ముగింపు కార్యక్రమం బెండమూర్లంక శివారు గ్రామమైన అరగట్లపల్లిలో జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తుల మనో ఆరోగ్యం వ్యక్తిగత శ్రద్ధలకు సంబంధించి ప్రముఖ సైకాలజిస్టు డాక్టర్ శ్రీపాద రామకృష్ణ అవగాహన, చైతన్య కార్యక్రమం నిర్వహించారు. కేవలం అనారోగ్య సమస్యలు లేకపోవడం మాత్రమే ఆరోగ్యం అనిపించుకోదని, సమాజంలోని అందరితో కలుపుగోలుగా సంతోషంగా ఉండగలిగినప్పుడే దానిని సంపూర్ణ మనో ఆరోగ్యంగా భావించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఎవరికివారు సంతోషంగా ఉండటం, వ్యక్తిగత శ్రేయస్సు కోసం కుటుంబ సభ్యులతో, ఇతరులతో ఇరుగుపొరుగు వారితో ఎలా ఉండాలో సోదాహరణంగా తెలియజేసారు. అలాగే తల్లితండ్రులుగా పిల్లల పెంపకంలో తీసుకోవాల్సిన మెళకువలను గ్రామస్తులకు వివరించారు. పాల్గొన్న గ్రామస్తులు తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. అనంతరం ఈ వారం రోజుల కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహక సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి వివిఎస్ఏ, డీన్ డాక్టర్ టీవీ జనార్ధనరావు, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారి సలాది తాతయ్య నాయుడు, జి.లోవరాజు, ఈ.ఎస్.వి. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ఆదేశం శిరోధార్యం



**కాకినాడ, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** తనకు టికెట్ ఇవ్వకపోవడం ఒకింత బాధ అనిపించినప్పటికీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత జగన్ ఆదేశం తనకు శిరోధార్యం అని పిఠాపురం సిట్టింగ్ ఎమ్మెల్యే పెండెం దొరబాబు స్పష్టం చేశారు. ఆదివారం ఆయన సూర్య ప్రతినిధికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే నిజాయితీగలనేతఅన్నారు.కాకినాడ జిల్లాలో పిఠాపురం, ప్రత్తిపాడు, జగ్గంపేట సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సీఎంజగన్ టికెట్ నిరాకరించారు.అయితే మిగిలిన ఇరువురి ఎమ్మెల్యేలను పట్టించుకోన ప్పటికీ పిఠాపురం ఎమ్మెల్యే దొరబాబుతో మాత్రం పలు దఫాలు సమావేశం అయ్యారు. ఇదే తనకు సీఎం వద్ద లభించిన నిజమైన గుర్తింపనిదొరబాబు పేర్కొన్నారు.గతంలో తాను బిజెపి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైనా అప్పటి కాంగ్రెస్‌తరపునదివంగత రాజశేఖరరెడ్డి తనకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు అన్నారు. 2014 ఎన్నికల్లో తాను వైసీపీ నుంచి ఓడిపోయినప్పటికీ వైసిపి అధినేత జగన్ తనను చిన్న మాట కూడా అనలేదని,తనకు మరిన్నిబాధ్యతలు అప్పగించారు అన్నారు. 2019 ఎన్నికల్లో తనకు టికెట్ ఇచ్చినప్పుడు పలువురు రాజకీయం చేశారు. టికెట్ ఇవ్వొద్దన్నారు. అయినా తనను నమ్మి టికెట్ ఇచ్చారు. తాను విజయంసాధించిజగన్‌మాటనిలబెట్టాను అన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా తన ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదు అన్నారు. ముఖ్యమంత్రి జగన్ తనను పిలిపించారు, ఒక మహిళకు అవకాశం ఇవ్వాల్సి వచ్చింది అందుకోసం టికెట్ ఇవ్వలేదు, అంతకు మించిన పదవి ఇస్తానని చెప్పారు. పదవులతో సంబంధం లేదు. మీ మాట జవదాటనని హామీ ఇచ్చి వచ్చాను అన్నారు. కొన్ని పార్టీల కీలక నాయకులు తనతో టచ్‌లోకి వచ్చిన మాట వాస్తవమని అంగీకరించారు. కానీ తన అధినేత జగన్‌కు మాటిచ్చాను. జగన్ తనను నమ్మారు. ఈ మాటకు కట్టుబడి స్థానికంగా ఎన్ని రాజకీయాలు ఉన్నా పిఠాపురం నియోజవర్గం అంతా పర్యటించి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గీత విజయానికి కృషి చేస్తానన్నారు. రెండు రోజుల క్రితమే అభ్యర్థి గీత తనను కలిసారని వెల్లడించారు. 2014 నుంచి ఇప్పటివరకు పిఠాపురం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి చెప్పుకుంటే చాలు ఓటర్లు కచ్చితంగా ఓటేస్తారు. అంతకన్నా కావాల్సింది ఏముంది అన్నారు. పవన్ కళ్యాణ్ ను చూసి భయపడేది ఏముంది అని ప్రశ్నించారు. ఆయనా ఒక అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. ఈ సీటు గెలుస్తాం. ముఖ్యమంత్రికి కానుకగా ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. సిఎం తో మాటల సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్ష పదవి తనకు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి సూచనప్రాయంగా తెలిపారని అయితే ఎన్నికల సమయంలో ఇది సాధ్యం కాదని నిర్మోహమాటంగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. పూర్తిస్థాయిలో ప్రచారాన్ని చేపడుతున్నట్లు దొరబాబు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు దొరబాబుతో సమావేశమై ఆయన ఏం నిర్ణయం తీసుకున్నా తాము గౌరవించి ఆయన వెంట పయనిస్తామనివెల్లడించారు.సూర్యఇంటర్వ్యూ ముగిసిన వెంటనే ఆయన ప్రచారానికి శ్రీకరం చుడుతూ ప్రచారానికి బయలుదేరారు.

# చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే శిక్ష తప్పదు



**కాకినాడ,మేజర్‌న్యూస్:**యువతఎటువంటిచట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని, ఎటువంటి క్రిమినల్ కేసులలో కూడా ఇన్వాల్వ్ కావద్దని త్రీ టౌన్ సీఐ కృష్ణ భగవాన్ సూచించారు. ఇన్వాల్వ్ అయినట్లయితే మరి ప్రతిసారి వచ్చే ఎన్నికల్లో కూడా వారందరినీ పిలవడం బైండోవర్లు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కాకినాడ త్రీ టౌన్ లిమిట్స్ పరిధిలో బ్యాంక్ పేటలో స్థానిక ప్రజలకు ఎలక్షన్ కారణంగా అవేర్నెస్ కార్యక్రమం కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు త్రీటౌన్ సీఐ కృష్ణ భగవాన్ ఆధ్వర్యంలో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి బ్యాంక్ పేటలో రాబోవు ఎలక్షన్ సందర్భంగా స్థానిక యువతకు, ప్రజలకు మీటింగ్ కండెక్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ కృష్ణ భగవాన్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోవు ఎలక్షన్ లో ఎటువంటి క్రిమినల్ కేసుల్లో కూడా ఇన్వాల్వ్ కావద్దని ఇన్వాల్వ్ అయినట్లయితే మరి ప్రతిసారి వచ్చే ఎన్నికల్లో కూడా వారందరినీ పిలవడం బైండోవర్లు చేయడం జరుగుతుందని యువతకి వివరించడం జరిగింది. ప్రధానంగా ఈ ఎన్నికలు సంబంధించి ఏదైనా అభ్యసన్లో ఇరుక్కున్నట్లయితే దానికి రేపొద్దున కన్వెన్షన్ వచ్చే విధంగా కోర్టు ముందు పెట్టడం జరుగుతుందని కాబట్టి ఎవ్వరు కూడా కేసులో ఇన్వాల్వ్ కావద్దని క్రిమినల్ కేసుల్లో ఇన్వాల్వ్ కావద్దని చెప్పి వారికి తెలియజేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ కూడా ప్రశాంతత వాతావరణంలో ఉండి ఓట్లు వేసుకునే లాగా అందరూ ఆ వాతావరణం కల్పించాలని పోలీసులతో కలిపి మీరందరూ కూడా పోలీసులకు అందరు కూడా సహకరించాలని తెలియజేస్తూ ఈ అవేర్నెస్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఈ ఎన్నికలు ముగిసేవరకూ కూడా ఎవరు వారి లిమిట్స్‌లో ఇలాంటి మీటింగ్స్ కండక్ట్ చేయడం జరుగుతుందని దయచేసి ప్రజలందరూ కూడా సహకరించి ప్రశాంత వాతావరణంలో ఎలక్షన్ జరగాలని పోలీసులు తెలిపారు.

## అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో నిర్మిస్తున్న అన్నదాన భవన నిర్మాణానికి ఆదివారం హైదరాబాద్ పట్టణం చంపాపెట్ కు చెందిన వత్సవాయి సాయి రూ.లక్ష విరాళాన్ని అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, కమిటీ సభ్యులు, సిబ్బంది స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

## వైసీపీలో చేరిన రజకులు




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** రానున్న ఎన్నికల్లో స్థానిక నాయకత్వాన్ని బలపరిచి వైసీపీ అభ్యర్థి దవులూరి దొరబాబు ను గెలిపించేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని సామర్లకోట 26 వ వార్డు కొత్తూరు ప్రాంతానికి చెందిన శ్రీ విగ్నేశ్వర రజకసంఘ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం సామర్లకోట కొత్తూరు ప్రాంతానికి చెందిన శ్రీ విఘ్నేశ్వర రజక సంఘ సభ్యులు సుమారు 100 కుటుంబాలు వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరి దొరబాబు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ 40 సవత్సరాల తరువాత స్థానికుడునైన తనకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి గా అవకాశం కల్పించారని తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, వైస్ చైర్మన్ ఉబా జాన్ మోజస్..సీనియర్ నాయకులు దవులూరి సుబ్బారావు.. కో ఆప్షన్ సభ్యులు మన్యం చంద్రరావు..కౌన్సిలర్లు నక్కా లలిత శ్రీను, నేతల హరిబాబు, పాగా సురేష్ కుమార్, ఇరుసుమల్ల సాయి, పుట్టా సూరిబాబు, లింగం శివ దూది రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

# డబ్బుంటేనే..కాంగ్రెస్‌లో రాజకీయం









- ఎమ్మెల్యే టిక్కెట్లు అమ్మకానికి..!
- సంపన్నులకే కాంగ్రెస్ పార్టీలో కార్పెట్
- నేత భోషాణమే మూలం
- జెండా మోసినా... మొండి చెయ్యే
- వింత పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆవేదన

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ఒకప్పుడుకాంగ్రెస్ పార్టీగొప్పపార్టీ... ప్రజాసేవ చేసేందుకుఎందరోసామాన్యులుముందుకురాగావారందరినీ ప్రజాప్రతినిధులుగా మార్చిన పార్టీ..రానురానుదానిస్వరూపం మారిపో తోంది. నాలుగున్నర సంవత్సరాలు గొడ్డు చాకిరీ చేసి..కష్టకాలంలో పార్టీ జెండా మోసిన నాయకులకు సంకల్పం ఉన్నా...ఆర్థికస్థోమత లేకపోతే రాణించలేని పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్ పార్టీలో ఎన్నికల పరిశీలన చేస్తేసంపన్నులు,కుబేరులు,కార్పొరేట్లుడబ్బులుఎదురుఇచ్చే నాయకులకు టిక్కెట్లు అమ్ముకుంటున్నారు. ఎమ్మెల్యే టిక్కెట్‌కి నాలుగు నుంచి ఐదు లక్షలు ఇస్తే వాటికి కేటాయిస్తున్నారని చెబుతున్నారు. కష్టపడి పార్టీ జెండా చేతిలో పట్టి.. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నాయకులకు టిక్కెట్లు ఇవ్వడం లేదు. డబ్బుతో టిక్కెట్లు కొన్నవారికే అందలం ఎక్కిస్తున్నారు. కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన నాయకులు కనిపించడం లేదని ఆ పార్టీ నాయకులు ఆవేదన చెందుతున్నారు. ఇవేమిడబ్బురాజకీయాలు కాంగ్రెస్‌లో అంటూ నిపుణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయడానికి ప్రస్తుతం ఉన్న ప్రధాన అర్హత ఆర్థిక స్థోమత కీలకంగా మారింది. సాదారణ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎంపిక చేస్తున్న పరిస్థితి ఉమ్మడి గోదావరి జిల్లాలో ఈసారి మచ్చుకయినా కన్పించడం లేదు. ప్రధాన పార్టీలు టిడిపి కూటమి, వైసిపిలు అభ్యర్థుల ఎంపికలో భారీగా ఖర్చు పెట్టేవారికి ప్రాధాన్యత ఇస్తే...కాంగ్రెస్ పార్టీలో కీలక నాయకులకు ఎంపిక కోసం లంచాలు ఇచ్చే అభ్యర్థులకు ప్రాధాన్యత ఇస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. వారికి పార్టీలో సభ్యత్వం లేకపోయినా కాంగ్రెస్‌పార్టీటిక్కెట్లు కట్టబెడుతున్నారని జెండా మోసిననాయకులుఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కోసం ఎంత కష్టపడ్డారు?పార్టీని కష్టకాలంలో అంటిపెట్టుకుని ఎన్ని ఏళ్ళు నియోజకవర్గానికి సేవలందించారు? పార్టీ నాయకులతో ఉన్న సత్సంబంధాలు తదితర అంశాలు వేటినీ పరిగణనలోకి తీసుకోవడం లేదు. కేవలం ఆర్థిక స్థోమత ఉందా లేదా... టిక్కెట్ కోసం ఎంత ఎదురు ఇవ్వగలడుఅన్న కోణంలోనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికను చేపట్టారనిఆవేదనవ్యక్తంచేస్తున్నారు.అభ్యర్థులఎంపికఇలానే జరిగిందని ..ఇలాగే జరిగితే భారీ మూల్యం తప్పదని నాయకులు చెబుతున్నారు.


## అభాగ్యులకు 'మానవత' అండ



**గోపాలపురం, మేజర్ న్యూస్ :** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అభాగ్యులకు అండగా నిలిచింది. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా గోపాలపురం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గోపాలపురం మండలం వెల్లచింతలగూడెంలో ఆదివారం పలువురు రోగులకు నిత్యావసర సరుకులు అందించారు. స్వచ్ఛంద సంస్థ గౌరవ రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు, ఆపదలో ఉన్న వారి సహాయం అందించారు. గోపాలపురం మండల చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు, వైస్ ప్రెసిడెంట్ పప్పు సత్య కృష్ణారెడ్డి, ఈసీ మెంబర్ కుక్కల కీర్తి కుమార్, సభ్యులు కొయ్య నాగరాజు సిఆర్పి, కవులూరు శేషారావు, జుత్తిగ సూర్య చంద్రం పాల్గొన్న ఈ కార్యక్రమంలో గ్రామంలో కొంతమంది సభ్యులకు పోషకాహారంగా కోడిగుడ్లు, పళ్ళు, రైస్ బ్యాగ్స్ అందజేసి వారిలో మనో ధైర్యాన్ని నింపి, ప్రేమను పంచి, తగు సూచనలు, సలహాలు ఇచ్చి, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు, గుండె జబ్బుతో బాధపడుతున్న వారికి, చదువుకుంటున్న పేద విద్యార్థికి కొంత ఆర్థిక సహాయాన్ని అందచేశారు.

## నల్లమిల్లి ప్రచారాన్ని అడ్డుకున్న టిడిపి కార్యకర్తలు

### -టికెట్‌పై స్పష్టత ఇవ్వాలని శ్రేణులు ఆగ్రహం



**అనపర్తి, మేజర్ న్యూస్ :** రానున్న సార్వత్రా ఎన్నికల్లో భాగంగా ఉమ్మడి కూటమి అభ్యర్థిగా బిజెపికి చెందిన వ్యక్తికి టిక్కెట్ ఇస్తున్నట్టుగా వార్తలు వెలువడటంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రచారంలో ఉన్న నల్లమిల్లిని టిడిపి కార్యకర్తలు అభిమానులు అడ్డుకున్నారు. ఉమ్మడి కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ తరపున అనేక పోరాటాలు చేసిన వ్యక్తి రామకృష్ణారెడ్డి అని, ఇప్పటివరకు ఈయనపై 39 అక్రమ కేసులు నమోదు చేయడం జరిగిందని, ఎన్ని అక్రమ కేసులు పెట్టిన, ఎన్ని అడ్డంకులు సృష్టించిన వెనకడుగు వేయకుండా పార్టీ ఉనికి కోసం, పార్టీ భవిష్యత్తు కోసం అనేక పోరాటాలు చేశారని అన్నారు. బిక్కవోలులో విశ్వ కర్మ, విశ్వ బ్రాహ్మణ సంఘాల ఆత్మీయ సమావేశం వచ్చిన నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని అడ్డుకుని టీడీపీనాయకులు,కార్యకర్తలు అనపర్తి టిక్కెట్టు టిడిపి అధిష్టానం స్పష్టమైన ప్రకటన చేయాలని అప్పటివరకు ప్రచారం జరగనివ్వమంటూ అడ్డుకుని అక్కడి నుండి నల్లమిల్లిని వెనుకకు పంపించి వేశారు. ప్రతి నియోజకవర్గంలో విజయం సాధించాలంటే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డితోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ ఉత్కంఠకు ఎప్పుడు తెరపడుతుందో తెలియక, ఏమి జరుగుతుందో అర్థం కాక కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.

## వైభవంగా పూలగరగ ఉత్సవం



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్:** పెద్దాపురం మండలం కాండ్రకోట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారి పూల జరగ ఉత్సవం, సంబరం, ఆదివారం దేవస్థాన కార్యనిర్వాహణ అధికారి తలాటం వెంకట సూర్యనారాయణ, భక్తులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాడలో ఘనంగా సిద్ది గణపతి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు





### - పాల్గొన్న కాకినాడ ఎంపీ గీత, ఎమ్మెల్యే దొరబాబు

**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** గొల్లప్రోలు మండలం దుర్గాడ ఈ బీసీ కాలనీలో ఆదివారం ఐశ్వర్య సిద్ధి గణపతి ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కాకినాడ ఎంపీ వంగా గీత, పిఠాపురం శాసనసభ్యులు పెండెం దొరబాబు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పండితులు ఎంపీ, ఎమ్మెల్యే పేరు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట పురస్కరించుకొని ఆలయంలో మహాగణపతి పూజ, పుణ్యం అవాచకం, అంకురార్పణ హోమాలను నిర్వహించారు. సుముహూర్తం సమయంలో బ్రహ్మశ్రీ దుర్గ బాబు ఆధ్వర్యంలో గణపతి విగ్రహ ప్రతిష్ట, కుంభకళ ఆవాహన, గోదృష్ట మహా పూర్ణాహుతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు భారీ ఎత్తున అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీతా విశ్వనాథం, పిఠాపురం శాసనసభ్యులు పెండెం దొరబాబు, సాయి ప్రియ సేవాసమితి వ్యవస్థాపకుడు జ్యోతుల శ్రీనివాస్ చేతుల మీదగా ఐశ్వర్య సిద్ధి గణపతి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అంతకుముందు దుర్గాడ సర్పంచ్ పంపన సుబ్బలక్ష్మి సూర్య చంద్రరావు దంపతుల ఆధ్వర్యంలో నూతన ఆలయ కమిటీ సభ్యులు పిఠాపురం శాసనసభ్యులు పెండెం దొరబాబును, పిఠాపురం వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ వంగా గీతను, గొల్లప్రోలు జడ్పిటిసి ఉలవకాయల నాగలావరాజును, సాయి ప్రియ సేవా సమితి వ్యవస్థాపకుడు జ్యోతుల శ్రీనివాసును శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గీత, ఎమ్మెల్యే దొరబాబు వెంట దుర్గాడ ఎంపిటిసి ఆకుల శ్రీను, ఎలుగుల సత్యనారాయణ, చందుర్తి సర్పంచ్ అలీ పాపా, ఉప సర్పంచ్ కోనేటి పెద్దకాపు, గొల్లప్రోలు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అరిగిలా అచ్చయమ్మ రామన్న దొర దంపతులు, వైయస్సార్ పార్టీ జిల్లా ప్రధాన కార్యవర్గ సభ్యుడు, అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యుడు మొగలి అయ్యారావు, పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మొగలి విమలా బాబ్జి, గొల్లప్రోలు విశాల పరపతి సంఘం అధ్యక్షులు జ్యోతుల బీముడు, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకుడు అనిశెట్టి వెంకట సుబ్బారావు, పలువురు ఎంపీటీసీలు సర్పంచులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లాను క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

### -డా.వసుంధర



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లాను క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా క్షయ నివారణ అధికారి డా. ఎన్. వసుంధర పేర్కొన్నారు. ప్రపంచ టీబీ దినోత్సవము పురస్కరించుకొని ఆదివారం స్థానిక రాజమహేంద్రవరం జిల్లా క్షయ నివారణ కార్యాలయములో క్షయ నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా క్షయ నివారణ అధికారి డా. ఎన్ వసుంధర మాట్లాడుతూ జిల్లాను క్షయ రహిత జిల్లాగా చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తామన్నారు. జిల్లాలో 109 పంచాయతీలు టిబి ముక్త పంచాయతీలుగా ఎన్నికవడం పట్ల హర్షం ప్రకటించి, ఇక ముందు కూడా ఇలానే కొనసాగాలని సూచించారు. జిల్లాలో 2023 సంవత్సరంలో 51,668 టిబి కఫం టెస్టులు జరుగగా 2946 కేసులు నమోదు అయ్యినట్టు తెలియచేశారు.మైకోబాక్టీరియం ట్యూబర్‌క్యులోసిస్ బ్యాక్టీరియా వల్ల టి బి వ్యాధి వస్తుందని, ఈ వ్యాధికి సకాలంలో గుర్తించి చికిత్స అందిస్తే ఈ వ్యాధిని నివారించవచ్చునన్నారు. ప్రజలలో ఈ వ్యాది పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. క్షయవ్యాధి పట్ల ఎటువంటి వివక్ష లేకుండా వ్యాది సోకిన చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ చికిత్స అందిస్తుందని పేర్కొన్నారు. డా.. ట్రైగ్ మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణకు కాలం తో పాటు మారిన చికిత్స వివరాలు తెలియచేశారు. ఈ సందర్భంగా 12 మంది టిబి రోగులకు డా. ట్రైగ్ పోషకాహార కిట్లను అందచేశారు.

ఐ ఎం ఎ సెక్రెటరీ డా. వై.. గురు ప్రసాద్ టిబి వ్యాధిని అంతం చేయాలని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రియదర్శిని కాలేజ్ ఆఫ్ నర్సింగ్ మరియు సాయి కాలేజీ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు మరియు అధ్యాపకులు, ఆరోగ్య సిబ్బంది డిఎన్ఎమ్ఓ డా.పి. శ్రీనివాస్, ఎం ఓ టి సి డా. సౌమ్య, ఎన్ టి ఈ పి స్టాఫ్ ఎం. రాజు, వి.ఆచారి, ఎస్.గంగాధర్, కే. చందన్ కుమార్, ఎల్. సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు. నర్సింగ్ కాలేజీ విద్యార్థులకు పోస్టర్ కాంపిటీషన్ మరియు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో విజేతలకు బహుమతులు ఇవ్వడం జరిగింది. 2023 వ సంవత్సరములో టీబీ విభాగములో అత్యున్నత ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు పురస్కారాలు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమమునకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కే. వెంకటేశ్వరరావు, జిల్లా క్షయ నివారణ అధికారి డా.ఎన్. వసుంధర, ఐ ఎం ఎ సెక్రెటరీ దృర్. వై.. గురు ప్రసాద్, హార్లిక్స్ మేనేజర్ నిత్య నంద్, ఆల్ ఇండియా టిబి అసోసియేషన్ ఎక్జిక్యూటివ్ మెంబర్ డా. ఎం ఎ. ట్రైగ్, కోక – కోల అసిస్టెంట్ మేనేజర్ డి.సతీష్ బాబు, పల్మోనాలజిస్ట్ డా.ఎ.మేరీ వసంత తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం వస్తే భయం గుప్పిట్లో విలీన మండలాలు

### -విలీన మండలాల్లో ముంపు భయం

### -పోలవరం నిర్వాసితుల కష్టాలు వర్ణనాతీతం



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** వర్షాకాలం వస్తే భయం గుప్పిట్లో విలీన మండలాలు, తలుచుకుంటే భయం ఊహించుకుంటే గుండెల్లో దడ,విలీన మండలాల పరిస్థితి జూన్,జులై,ఆగస్టు,ఈమూడు మాసాలు బిక్కుబిక్కుమంటూ జీవనం. శబరి, గోదావరి, వరదలతో భయభ్రాంతులకు గురిచేస్తుంది. విద్యుత్ అంతరాయంతో,రవాణా సౌకర్యంలేక పడేఇబ్బందులు వర్ణనాతీతం,నిత్యావసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటే విధానం,ఆనారోగ్యం వస్తే దార్లు లేని దుస్థితి, పోలవరంప్రాజెక్టు ముంపు బాధితులకు చుక్కలు చూపిస్తున్నాయి. సర్వేల పేరుతో ఇదిగో!అదుగో!అంటూనా నా యాగిచేశారు. ఇంటికీ ప్యాకేజీ రాలేదు,కనీసం భూములకులేదు,ఆర్&ఆర్,అసలే లేదు.ప్రతీఏటా నష్టపోతూనేఉన్నాం ప్రభుత్వాలు మారుతున్నాయి.కానీ నిర్వాసితుల తలరాత మాత్రం ఏమాత్రం మారడంలేదు. సుమారు నాలుగైదు నెలలపాటు పనులులేక వ్యవసాయకూలీలు పడే ఇబ్బందులు అంతాఇంతా కాదు, రైతులకు సమయానుకూలంగా పంటలు వేయకపోవడం వలన దిగుబడులు తగ్గి ఆర్థికంగా నలిగిపోతున్నారు. అప్పులపాలు ఔతున్నారు.అప్పుడప్పుడు వచ్చే తుఫానులు రైతులను నిండాముంచుతున్నాయి. ప్యాకేజీ ఎవ్వరు.ముంపునివారణచర్యలు తీసుకోరు.ప్రాజెక్టు మాత్రం కట్టితీరుతారు.ఇదెక్కడి న్యాయం, మామొరఆలకించండి,ఇబ్బందులు పెట్టకండి,అర్హతనుబట్టి ఇంటికో ఉద్యోగం,(రాష్ట్రంలో ఎక్కడైనా) ఉపాధి కల్పించండి.సమస్యల పరిస్కారానికి ప్రణాళికలు చేయండీ ఏది ఏమైనా ఇక ఆప్షన్ లేదు!ప్యాకేజీ ఒక్కటే మార్గం.

## చిన్న పిల్లలను రంగులకు దూరంగా ఉంచాలి



**పెద్దాపురం రూరల్‌మేజర్‌న్యూస్:** హోలీ పండుగ సందర్భంగా చాలామంది సరదా కోసం హోలీ పండగలోచిన్నపిల్లలను కూడాఉండేలాచేస్తారు.కాని చిన్నపిల్లలను దూరం చేయా లి.రంగులవారి మీద పడితే కంటి సమస్యలు, చర్మవ్యా ధులు, రంగులు నోటులోకి వెళ్లే ప్రమాదం ఉంటుందికనుకవారినిజాగ్రత్తగా చూడాలి.అని పెద్దాపురం ప్రభుత్వాసుపత్రి చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బి విజయ శేఖర్ తెలిపారు

## ఘనంగా మట్టల ఆదివారపు వేడుకలు




**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** దావీదు కుమారునికి జయము.. ప్రభువు పేరిట వచ్చువాడు స్తుతించబడును గాక అంటూ క్రైస్తవ ప్రజలు హుషారుగా ఆదివారం మట్టలతో ర్యాలీలు నిర్వహించారు. యేసుక్రీస్తు సిలువకు అప్పగింప బడేందుకు ముందు ఆదివారం యెరూష లేముకు జయ ప్రవేశం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ మట్టల ఆదివారపు ర్యాలీలను అన్ని చర్చిలకు చెందిన చిన్నారులు, పెద్దలు ఈ కార్యక్రమాలు ఘనంగా చేపట్టారు. ఈత మట్టాలను పువ్వులతో అలంకరించి నేలపై వస్త్రాలు పరచి వాటిపై నడుస్తూ దేవునికి స్తుతులు చెల్లిస్తూ ఈ ర్యాలీలు చేపట్టారు. పట్టణంలోని ఆంధ్ర బాప్టిస్ట్ సాలెం బాప్టిస్ట్ ఆర్ సి ఎం పెంతుకోస్తు సెంటినరీ బాప్టిస్ట్ ఎగ్రస్టాన లూథరన్ ట్రూ గాస్పల్ సండే స్కూలు యవ్వన సమాజానికి చెందిన విద్యార్థులు ఈత మట్టలు పట్టుకుని ర్యాలీలో పాల్గొన్నారు ఆదివారం స్థానిక ఆంధ్ర బాప్టిస్ట్ చర్చ్ వద్ద ప్రారంభమైన ర్యాలీ ఆంధ్రబాప్టిస్ట్ పాస్టర్ బికిరణ్‌కుమార్ ప్రారంభించారు

## శబరి గోదావరి నదులు చెంత ఉన్న మంచినీటికి ఇబ్బంది పడుతున్న కూనవరం ప్రజలు



**కూనవరం, మేజర్‌న్యూస్ :** కొన్ని రోజులుగా మంచినీరు సరఫరా లేక కూనవరం స్థానిక ప్రజలు తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారని వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య అన్నారు.సీపీఎం మండల పార్టీ కార్యాలయం లో జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజలు కొన్ని రోజులుగా ఇబ్బంది పడుతున్నారని ఉన్నత అధికారులు దృష్టి సారించాలని అన్నారు.గత కలెక్టర్ సుమిత్ కుమార్ కి తెలియ జేయడం జరిగిందని ఇంతలోనే ఆయన బదిలీపై వెళ్లారని అన్నారుకూనవరం, టేకులబోరు ప్రజలు నీళ్ల బిందలతో మోటార్ బండ్లపై,ట్రాక్టర్లతో నీళ్లు తెచ్చుకోవడం తాము చూశామని అన్నారు.పెళ్లిళ్లు, ఫంక్షన్లకు ప్రజలు ఇంకా ఇబ్బంది పడుతున్నారని గుర్తు చేసారు.ఈ సమస్య కు ప్రత్యేక నిధులు కేటాయించి సమస్య ను పరిష్కరించాలని కోరారు.పక్కనే శబరి, గోదావరి నదులు ఉన్నా మంచి నీటి సమస్యతో ఇబ్బంది పడటం దారుణం అని అన్నారు.రానున్న వేసవి కాలంలో ఈ సమస్య ఇంకా ఉధృతం అవుతుందని, అంతే కాకుండా మండల వ్యాప్తంగా ఎక్కడ నీటి సమస్య ఉంటే అక్కడ సమస్య పరిష్కరానికి అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పాయం సీతారామయ్య, జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు, ఎంపీటీసీ జయసుధ, సర్పంచ్ బొగ్గా వెంకమ్మ, శంకర్ తాళ్లూరి శ్రీనివాసరావు,కర్నాటిశ్రీనివాసరావు, పాయం సత్యనారాయణ,బాబు బొర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామ భక్తాంజనేయ స్వామి విగ్రహ పునఃప్రతిష్ట



**పి.గన్నవరం,మేజర్‌న్యూస్:** పి.గన్నవరం మండలం ముంజవరపు కొట్టు గ్రామం గాజులగుంట వంతెన వద్ద ఆదివారం ఉదయం పది గంటల సమయంలో వేదపండితుల సమక్షంలో శ్రీ రామ భక్తంజనేయ స్వామి వారి విగ్రహ పునః ప్రతిష్ట గాజులగుంట వాస్తవ్యులు ఎం.కోటేశ్వరరావు దంపతులచే ఘనంగా జరిగినది. ఈ ప్రతిష్ట కార్యక్రమానికి పి.గన్నవరం వై.ఎస్.ఆర్.పార్టీ అసెంబ్లీ అభ్యర్థి విప్పర్తి వేణుగోపాల్ వచ్చి స్వామిని దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. విగ్రహ ప్రతిష్టకు భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు.ప్రతిష్టఅనంతరంభారీ అన్నసమారాధనలో భక్తులు పాల్గొని భోజనాలు చేసి ఆనందం వ్యక్తం చేశారు.

## హరీష్‌కు కలిసిన టిడిపి నాయకులు



**అంబాజీపేట,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అమలాపురం పార్లమెంట్ అభ్యర్థిగా గంటి హరీష్ నియమితులైన సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పెదపూడి శ్రీనివాస్‌రావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర హెచ్ ఆర్డీ సభ్యులు నేదునూరి వీర్రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు మంద రాజేష్, ఉండ్రాజవరపు ప్రభుదాస్, నేదునూరి పెద్దిరాజు, నేదునూరి రాజకుమార్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిశారు.

సూర్య
www.suryaa.com
తూర్పుగోదావరి
సోమవారం
25 మార్చి 2024


## జ్యోతుల నెహ్రూను కలిసిన కాకినాడ పార్లమెంట్ జనసేన అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట టిడిపి, జనసేన బిజెపి బలపరిచిన టిడిపి అభ్యర్థి జ్యోతుల నెహ్రూను కాకినాడ పార్లమెంట్ జనసేన పార్టీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాకినాడ పార్లమెంటులోని జనసైనికుల్ని జ్యోతుల నెహ్రూకు పరిచయం చేయగా జగ్గంపేట నియోజకవర్గంలోని జనసేన,టిడిపి నాయకులు, కార్యకర్తలను జ్యోతుల నెహ్రూ ఉదయ శ్రీనివాస్‌కి పరిచయం చేశారు. ఈ సందర్భంగా నెహ్రూ, పొత్తులో భాగంగా కాకినాడ పార్లమెంట్ జనసేన అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఉదయ్ శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలోని టిడిపి,జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్, చంద్రబాబు తనపై నమ్మకంతో పార్లమెంటు అభ్యర్థిగా ప్రకటించడంతో సీనియర్ నాయకులు జ్యోతుల నెహ్రూని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని టిడిపి, జనసేన కలిసి పనిచేసి రేపు రాబోయే ఎన్నికల్లో తనను, జ్యోతుల నెహ్రూని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో చండీ హెూమం

**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు పౌర్ణమి సందర్భంగా ఆదివారం దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రామమోహన్ రావు పర్యవేక్షణలో దేవస్థానం వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీమరిడమ్మఅమ్మవారికి చండీహెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు



**రాజమహేంద్రవరం రూరల్,మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో ఎన్నికల కోడ్, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నదని రాజమండ్రీ రూరల్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి/జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏదైనా ప్రచార కార్యక్రమం గాని, రోడ్డు షో లు కానీ, ర్యాలీలు కానీ, మీటింగులు కానీ, సభలు కానీ నిర్వహించుకోవాలన్నా లేదా మైక్‌లో ప్రచారం చేసుకోవాలన్న వాటి కోసం 48 గంటల ముందుగా ముందస్తుగా అనుమతి తీసుకోవాలని ఆర్వో ఎన్.తేజ్ భరత్ స్పష్టం చేశారు. అందుకోసం సువిధా యాప్‌లో ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, సంభందిత పత్రాలు ఆర్వో కార్యాలయంలో అందచేయాలి అని పేర్కొన్నారు. సమావేశాలు / ఊరేగింపులలో ఎంతమంది పాల్గొంటారు ఎన్ని వాహనాలు ఉపయోగిస్తారో తెలియ జేస్తూ ఆయా,వాహనాల నెంబర్లు అందజేయాల్సి ఉంటుందన్నారు. సదరు ప్రచార సందర్భంలో ఎన్ని మైకులు ఉపయోగిస్తారు,ఏ మార్గంలో వెళతారో వివరాలు అందచేయాలన్నారు. ఎన్ని జెండాలు, బ్యానర్లు వినియోగిస్తారు అనే పూర్తి సమాచారాన్ని దరఖాస్తు నందు ఖచ్చితంగా పొందుపరచాల్సి ఉంటుందనీ అన్నారు. సందేహాలు నివృత్తి చేసేందుకు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మరియు తహాశీల్దార్, రాజమహేంద్రవరం రూరల్ 9849903860, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మరియు తహాశీల్దార్, కడియం 9849903901 లను సంప్రదించవలెను. ఊరేగింపులో పాల్గొనే వాహనాల రికార్డులే మరియు డ్రైవర్ల లైసెన్స్ వివరాలు కూడా దరఖాస్తుతోపాటు రిటర్నింగ్ అధికారి వారికి అందజేయాలన్నారు. ఊరేగింపు యొక్క రూట్ మ్యాప్ ముందుగానే ఇవ్వాలి, అందులో ఖచ్చితంగా ప్రారంభించే ప్రదేశం మరియు ర్యాలీ ముగించే ప్రదేశం తప్పని సరిగా తెలియ పరచాల్సి ఉంటుందని, ఇంటింటి ప్రచారం కొరకు కూడా ముందస్తు అనుమతి తప్పనిసరీ అన్నారు. ఒకే గ్రామంలో, ఒకే సమయం కొరకు రెండు లేదా అంతకంటే ఎక్కువ పార్టీలు అనుమతి కొరకు దరఖాస్తు చేసినచో, ముందుగా అప్లై చేసిన వారికి అనుమతి మంజూరు చేయబడుతుంది. మిగిలిన వారికి తేదీ మార్పు కొరకు తెలియ చేస్తామన్నారు. ప్రార్ధనా మందిరాలు, విద్యా సంస్థల దగ్గర ఏవిధమైన ప్రచార కార్యక్రమాలు చేయరాదు. ఒక పార్టీ వారు వేరొక పార్టీ వారి యొక్క మీటింగులకు గాని, ఊరేగింపులోకి గాని వెళ్ళి వారికి ఆటంకం కలిగించ కూడదు. ఏ విధమైన కుల, మత, వర్గ పరమైన రెచ్చగొట్టే ప్రసంగాలు చెయ్యరాదు. రాతి 8 గంటల తర్వాత ఏ విదమైన ప్రచార కార్యక్రమాలు చేయరాదు. ఖచ్చితంగా అనుమతి మంజూరు అయిన తర్వాత మాత్రమే అనుమతికి లోబడీ ఏ విధమైన కార్యక్రమమైనా చేపట్టాలి. అందుకు విరుద్ధంగా ఎటువంటి కార్యక్రమం చేపట్టిన ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన ఎన్నికల ప్రవర్తన నియమావళి (%వీశీసవశ్రీ జశీసవ శీట జశీఅఙబళ్%) కింద వస్తుంది. వాటికి సంబంధించి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఇచ్చే రిపోర్టు ఆధారంగా కేసు నమోదు చేయబడుతుంది. ఆయా ఖర్చులు పార్టీ కి లేదా అభ్యర్థి ఖర్చు కింద చూపడం జరుగుతుంది. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు అందరూ కూడా తప్పనిసరిగా ముందస్తు అనుమతి పొందవలసినదిగా కోరడమైనది. నియోజక వర్గం ఆర్వో కు సహకరించి ఏ విధమైన అవాంచనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, ఎన్నికలు సజావుగా జరిగేటట్లు సహకరించ వలసినదిగా కోరడమైనది.

-అనుమతి ఇచ్చే అంశాలు -డోర్ టూ డోర్ ప్రచారం

-తాత్కాలిక పార్టీ కార్యాలయాన్ని తెరవడానికి, సభ నిర్వహించడానికి, వాహనాల కొరకు-లౌడ్ స్పీకర్‌తో నిర్వహించడానికి, లౌడ్ స్పీకర్‌తో ఊరేగింపు ఏర్పాటు చేయడం కోసం-స్ట్రీట్ కార్నర్ మీటింగ్ - లౌడ్ స్పీకర్ కోసం, ఇంటింటికీ ప్రచారం కొరకు-కరపత్రాల పంపిణీ ( రిటర్నింగ్ అధికారి వారి ఉత్తర్వులను పొందిన తరువాత ముద్రించాలి)

-వీడియో సందేశాలు (రిటర్నింగ్ అధికారి వారి ఉత్తర్వులను పొందిన తరువాత ప్రసారం చెయ్యాలి)-ఊరేగింపు కోసం, ఊరేగింపులో లౌడ్ స్పీకర్ కొరకు, జెండాలను ప్రదర్శించడానికి, ఎయిర్ బెలూన్ల ప్రదర్శన, పోస్టర్స్ మరియు హెూర్డింగ్స్ ఏర్పాటు కొరకు అనుమతి-హెలికాప్టర్, హెలిప్యాడ్ కోసం, వాహన అనుమతికి, వీడియో వ్యాన్ వినియోగం కోసం -అభ్యర్థి కోసం పూర్తి అసెంబ్లీ పరిది లో తిరుగుట కోసం ఒక వాహనం

## జనసేనతోనే బీసీ, ఎస్సీలకు రాజ్యాధికారం
### -కందుల దుర్గేష్



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గ జనసేన కార్యాలయంలో పెరవలి మండల పరిధిలోని తీపర్రు, పెరవలి,కాకరపర్రు గ్రామాల్లోని బీసీ, ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వైసీపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.వారందరికీ నియోజకవర్గ జనసేన ,టీడీపీ,బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కందుల దుర్గేష్ కండువాలు వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. వారిని ఉద్దేశించి కందుల దుర్గేష్ మాట్లడుతూ బీసీ, ఎస్సీ ఎస్టీలకు జనసేన ఎల్లపుడు అండగా ఉంటుంది అన్నారు.అందరికీ అందుబాటులో ఉండి ,మీకు వెన్నుదన్నుగా నిలబడతాను అన్నారు.బీసీ ఎస్సీ లు అందరూ తనకు అండగా నిలిచి జనసేన కు మద్దతుగా నిలబడాలని కోరారు. జనసేన లో చేరిన వారిలో మల్లుల నాని, పంపన సూరన్న, కుక్కల పవన్, ముప్పిడి కృష్ణ, సొంగా చిన్నా, పేకేటి మంగన్న, నేకురు రాంబాబు తదితరులు పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమంలో పెరవలి మండల జనసేన అధ్యక్షుడు పిప్పర రవి తీపర్రు గ్రామ అధ్యక్షులు ప్రత్తిపాటి ప్రసాద్, కాకరపర్రు గ్రామ అధ్యక్షులు సంగీత నాగు, మాజీ వైస్ ఎంపీపీ నంధిప శ్రీనివాస చక్రవర్తి, వీరవల్లి శ్రీను,పాలా వీరాస్వామి, వులుసు సౌజన్య ,గుడాల రంగ , కాపక నాని తదితర నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వరప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన-టిడిపి-బీజేపీ విస్తృత స్థాయి సమావేశం





**అమలాపురం, మేజర్ న్యూస్ :** సమైక్యతే టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి తొలి విజయమని తెలుగుదేశం పార్టీ అమలాపురం పార్లమెంటు అభ్యర్థి హరీష్ బాలయోగి స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగా 6 గ్యారంటీల మేనిఫెస్టోను ప్రతి ఒక్కరికీ వివరించి, ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడంలో భాగం కావాలని పిలుపునిచ్చారు. రాజోలు జనసేన అభ్యర్థి దేవ వరప్రసాద్ ఆధ్వర్యంలో మూడు పార్టీల విస్తృత స్థాయి సమావేశం మలికిపురం మండలం లక్కవరం గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం ఎన్ని విధాలుగా నష్టపోయిందో ప్రజలందరికీ తెలుసని గుర్తు చేశారు. ఈ దుర్మార్గ ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు అంతా ఏకం కావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. టీడీపీ-జనసేన-బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న ప్రజా ప్రభుత్వంతోనే రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని వివరించారు. దీనికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీనియర్ నాయకులు అడబాల యుగేంధర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు చిటిగేల రామ్మోహనరావు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రింటింగ్ ప్రెస్ లు నియమావళి పాటించాలి



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రవర్తనా నియమాళి అమలులో ఉన్న నేపథ్యంలో జిల్లాలోని వివిధ రకాల ప్రింటింగ్ ప్రెస్‌లు, ముద్రణ సంస్థలు కరపత్రాలు, పోస్టర్లు, ఇతర మెటీరియల్ ప్రింటింగ్ విషయంలో నిబంధనలు పాటించాలని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా ఆదివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని 127ఏ ప్రకారం కరపత్రాలు, పోస్టర్లు ముద్రించి నపుడు సంబంధిత పత్రాలపై ప్రింటర్, పబ్లిషర్ పేర్లు, చిరునామా స్పష్టంగా ఉండాలని పేర్కొన్నారు. వాటిని ముంద్రించిన మూడు రోజుల్లోపు మూడు కాపీలను జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి తప్పనిసరిగా అందజేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన ప్రింటింగ్ ప్రెస్ ల యాజమాన్యాలపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి అనుగుణంగా ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యాలు నడుచుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉన్నంత కాలం నియమావళిని తప్పనిసరిగా ఆచరించాలన్నారు ఎన్నికల నిర్వహణ అధికారులకు ఎన్నికల ప్రవర్తన నియమావళి, పోలింగ్ ప్రక్రియ సువిధా, సి- విజిల్ యాప్‌లపై అవగాహన తప్పని సరిగా ఉండాలన్నారు. సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇతర పోలింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సద్వినియోగం చేసుకోవ డంలో నియామక ప్రక్రియ నుంచి ఓటు హక్కును వినియోగించుకునే వరకు వివిధ దశల్లో చేయాల్సిన విధి విధానాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు.

# శృంగవరం గ్రామాభివృద్ధికి సహకరిస్తా..
### -ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇంచార్జ్ వరుపుల సుబ్బారావు



**రౌతులపూడి, మేజర్‌న్యూస్ :** శృంగవరం గ్రామాభివృద్ధికి తప్పకుండా సహకరిస్తానని ప్రత్తిపాడు వై.కా.పా.ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు అందరి విజ్ఞప్తులు అన్నింటిని దృష్టిలో పెట్టుకుంటానని తెలిపారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలం శృంగవరం గ్రామంలో సర్పంచ్ పులుగు ఏసుబాబు, అంబేద్కర్ యూత్ సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక దళిత కాలనీలోని నిర్మాణ దశలో ఉన్న శ్రీ సీతారాముల ఆలయ ప్రాంగణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశాన్ని ఆదివారం ఉదయం పదిన్నర గంటలకు నిర్వహించారు. కాలనీ ముఖద్వారం నుంచి వరుపులకు మేళ, తాళాలు,గానా భజంత్రీలతో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. దారి పొడవునా వరుపులకు మహిళలు హారతి కర్పూర మంగళ హారతులను ఇచ్చారు.ఆయన నుదిటిన విజయ తిలకం దిద్ది మహిళలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. పిన్నలు పెద్దలు కలసి వరుపులను సాదరంగా వేదిక వద్దకు తోడ్కొని వెళ్లారు. మేమంతా మీ వెంటే ఉంటాం...మీ మాటే వింటాం...జై వరుపుల... వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటూ కాలనీ వాసులు ముక్త కంఠంతో నినదించారు.దళిత పురుషులు, స్త్రీలు, యువత పెద్ద ఎత్తున వరుపుల సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.బడే అప్పయమ్మ, ఎమ్మిలి పాప, చింతల లక్ష్మి, శెట్టిబత్తుల దేవుడమ్మ, గొల్లేటి లక్ష్మి, ఎమ్మిలి పోతమ్మ, నడిపల్లి పాదాలమ్మ, కోలాబత్తుల చంటమ్మ, ఎమ్మిలి గన్నమ్మ, కోలాబత్తుల లక్ష్మి, బడే సత్యవతి, నడిపల్లి ముసలమ్మ తదిరులు సుమారు 70 కుటుంబాలు తెలుగు దేశం పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలకు, వరుపుల సుబ్బారావు నాయకత్వానికి ఆకర్షితులై మరోవైపు శృంగవరం గ్రామంలో ప్రజలను ఏలుబడి చేసి పీక్కుతిన్న టూ ఇన్ వన్ బాబులు ఇతర పార్టీకి జంప్ కావడం,ఇతర పార్టీలకు కోవర్టులుగా పనిచేయడం నాయకత్వంపై ఆరాటం వైఎస్ఆర్సిపి కలిసొచ్చింది.వీటిని గమనించిన ప్రజలు బాబులను పక్కనపెట్టి ప్రజలు స్వచ్ఛందంగా వైఎస్ఆర్సిపికి చేరికలతో ఆకర్షితమవుతున్నట్లు తెలిపారు.వీరందరికి వరుపుల కండువాలను కప్పి పార్టీలోనికి సాధారణంగా ఆహ్వానించారు.అనంతరం సర్పంచ్ పులుగు యేసుబాబు మాట్లాడుతూ గ్రామంలోని అపరిష్కృత సమస్యలను పరిష్కారం నిమిత్తం వరుపుల ముందుంచారు.ఎస్సీ కాలనీకి ప్రధాన ఆరాధ్య దైవం శ్రీ సీతారాముల ఆలయాన్ని పూర్తిగా నిర్మించేందుకు అవసరమైన నిధులను, ఇదే కాలనీ స్మశాన వాటిక రోడ్డును పునర్నిర్మించడానికి, స్మశానం అభివృద్ధికి, కర్మకాండలను నిర్వహించు కునేందుకు విద్యుత్ బోరు బావి ఏర్పాటుకు ప్రభుత్వ నిధులను మంజూరు చేయించాలని వరుపులకు ఏసుబాబు,యూత్ ప్రజలు విజ్ఞప్తి చేశారు. అనంతరం వరుపుల మాట్లాడారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో తాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని,అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి కాకినాడ పార్లమెంటరీ నియోజక వర్గం పార్టీ ఇంచార్జ్ చలమలశెట్టి సునీల్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని ఆయన్ని, నన్ను, జగన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించి విజయాన్ని చేకూర్చాలని వరుపుల సభికులను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## జడ్డంగి పోలీస్ స్టేషన్లో 6 నాటు తుపాకులను అప్పగించిన గిరిజనులు
### -సీఐ సన్యాసినాయుడు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని జడ్డంగి పోలీస్ స్టేషన్లో ఆదివారం గిరిజనులు 6 నాటు తుపాకీలు స్వచ్ఛందంగా అందజేసినట్లు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు తెలిపారు. జడ్డంగి పోలీస్ స్టేషన్ పరిధిలో, ఒకుర్తి గ్రామానికి చెందిన 04, వంచంగి గ్రామానికి చెందిన 02, నాటుతుపాకులను గిరిజనులుస్వచ్ఛందంగా జడ్డంగిపోలీస్ స్టేషన్లలో అందచేశారన్నారు. ఇప్పటివరకు రాజవొమ్మంగి సర్కిల్ పరిధిలో 14 నాటు తుపాకులు గిరిజనులు స్వచ్ఛందంగా అప్పగించడం జరిగిందన్నారు. రాజవొమ్మంగి మండలం నుండిఇప్పటివరకు 14 నాటుతుపాకులు గిరిజనులు స్వచ్ఛందంగా అప్పగించారన్నారు. త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరుగును నేపథ్యంలో మండలంలో ఇటువంటి హింసాత్మక ఘటనలకు చోటు చేసుకోకుండా ముందస్తుగా ఎవరి వద్దనైనా లైసెన్స్ లేని తుపాకులు కానీ, నాటు తుపాకులు కానీ ఉన్నట్లయితే అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్లకు అందజేయాలన్నారు. లేనియెడల ఎవరు వద్దనైనా అటువంటి తుపాకులు ఉన్నట్లు సమాచారం వస్తే భారతీయ ఆయుధాల చట్టం ప్రకారం కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని సన్యాసినాయుడు హెచ్చరించారు. సీఐ సన్యాసినాయుడు, ఎస్సై రఘునాథరావు, స్థానిక సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి నందు క్షయ వ్యాధి నివారణ కార్యక్రమం



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ఆదివారం పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రి నందు టీబీ యూనిట్ సిబ్బంది ఎన్ వి రమణ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ జి సూర్యకుమారి పాల్గొని మాట్లాడుతూ క్షేవయ్యది పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి హెచ్ వి రామకృష్ణ, భవాని, ఐసిటిసి కౌన్సిలర్ బి శ్రీనివాసరావు స్టాఫ్ నర్స్, టీబీ యూనిట్ సిబ్బంది ఎస్ టి ఎస్ ఎన్ విరమణ టి హెచ్‌వి రామకృష్ణ ఎల్టి భవాని ఎల్ టి,పీపీ యూనిటీ సిబ్బంది విజయ్, చలపతి ఆరోగ్యమిత్ర రాజు,ఆసుపత్రి సిబ్బంది మరియు రోగులు ఈ యొక్క ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఎస్టీ ఎస్ ఎన్ వి రమణ మాట్లాడుతూ టీబీ ఒక అంటువ్యాధి అని టిబి లక్షణాలు అంటే రెండు వారాల నుంచి దగ్గు రెండు వారం నుంచి జ్వరము ఆకలి మందలించడం బరువు తగ్గడం ఇంకా చాతిలో ఇబ్బంది ఉన్నట్లయితే ఉమ్మిలో రక్తంబడుట సాయంత్రం పూట చెమటలు పెట్టడం ఇటువంటి లక్షణాలు ఎవరైనా ఉన్నట్లయితే అయితే వారిని ప్రతి ప్రభుత్వ గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉచితంగా వైద్య పరీక్షలు చేయబడును. ఈ యొక్క వ్యాధి ఉమ్ము పరీక్ష ద్వారా ప్రతి గవర్నమెంట్ హాస్పిటల్లో ఉచితంగా చేయబడును. ఈ యొక్క వ్యాధి నిర్ధారణ అయితే ఆ యొక్క వ్యక్తికి ఉచితంగా ప్రతి గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది రోగి ఇంటికి నేరుగా ఆశ వర్కర్ ద్వారా వైద్య సిబ్బంది ద్వారా టీబీ మందులు వారికి ఉచితంగా మందులు ఇవ్వబడును ఈ యొక్క మందులు కాల పరిమితం ప్రకారం వాడినట్లయితే కచ్చితంగా టీబీ వ్యాధి నయమవుతుంది అలానే ప్రభుత్వం ఈ యొక్క ప్రతి టీబీ పేషెంట్ కి నెలకు 500 చొప్పున పోషకాహార నిమిత్తం బి బి టి ద్వారా పేషెంట్ యొక్క బ్యాంకు అకౌంట్ కు జమ చేయబడును కావున క్రమం తప్పకుండా టీబీ ముందు వాడినట్లయితే ఈ యొక్క వ్యాధి పూర్తిగా నయం అవుతుందని ఎన్వి రమణ తెలిపారు.

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను కలిసిన ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ





**కాకినాడ, మేజర్‌న్యూస్ :** పిఠాపురం టీడీపీ ఇంఛార్జి ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌తో మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి, టిడిపి నాయకులు సుజయ కృష్ణ రంగారావు పాల్గొన్నారు.

## గుడికి వెళ్తే భక్తుడు అవుతాడు
### -బడికి వెళ్తే యుక్తుడు అవుతాడు
### -అబ్దుల్ కలాం స్కూల్ అధినేత సాదత్




**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** గుడికి వెళ్తే భక్తుడు అవుతాడు,బడికి వెళ్తే యుక్తుడు అవుతాడని,అబ్దుల్ కలామ్ విద్యా సంస్థ అధినేత సాదత్, స్పష్టంచేశారు.ఆదివారం విద్యార్థినీ విద్యార్థుల్లో టాలెంట్(ప్రతిభ) గుర్తించే విధివిధానాలను,ఎప్పటికప్పుడు ఏలా స్పష్టత ఇవ్వాలనే అంశాలపై ఆయన మాట్లాడుతూ ప్రతీ ఇంటికి వెళ్లి ఉపాధ్యాయులు తెలుకొని,ప్రతీరోజు ఇంట్లోకూడా చదువుకు తల్లిదండ్రుల ప్రోత్సహాం ఎంతో అవసరమని ఆయన అన్నారు.చదవుతోపాటు క్రీడలను కూడా ఖచ్చితంగా ప్రోత్సహించాలని సూచించారు. ముందుగా పాఠాలు బోధించే క్రమంలో విద్యార్థిని,విద్యార్థులను తమవైపు దృష్టిని ఆకర్షించే ప్రయత్నాలు ప్రతీ ఉపాధ్యాయుడు,ఉపాధ్యాయురాలు,విద్యాబోధన చేస్తే ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన చెప్పారు.తల్లిదండ్రులు పిల్లల విషయంలో సెల్ ఫోన్స్ ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.విద్యార్థుల,విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా కీలకంగా వ్యవరించాలని సూచించారు. పట్టుదల చిన్నప్పటి నుండి అలవర్చుకుంటే!వారు అనుకున్న గమ్యానికిచేరుకోవచ్చునని,ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు."మొక్కై వంగనిది,మొనై వంగునా"అనే ఫధం అనుసరించి చిన్నతనం నుంచే విద్యలో మెలకువలు నేర్చుకొని ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలన్నారు.చదువుకు పేదరికం అడ్డుకాదని,ఎన్నో స్వచ్ఛంద సంస్థలు,ప్రభుత్వ స్కూల్స్, ప్రైవేట్ పాఠశాలల్లో కూడా ఆదరించి చదివించే వారున్నారని ఆయన గుర్తుచేశారు.

## జీవ వైవిధ్యం కాపాడుకుందాం..
### -పీఠాధిపతి ఉమర్ ఆలీషా



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** జీవవైవిద్యాన్ని కాపాడుకుందాం అని, తద్వారా జీవీమనగడ సుఖశాంతులతో వర్ధిల్లుతుందని పీఠాధిపతి ఉమర్ ఆలీషా అన్నారు. ఆదివారం మధ్యాహ్నం పిఠాపురంలోని స్థానిక శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నూతన ఆశ్రమంలో ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ అధ్వర్యంలో పక్షుల చలి వేంద్రాన్ని పీఠాధిపతి ఉమర్ ఆలీషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేసవిని దృష్టిలో పెట్టుకొని పక్షులకు ఆహారంగా పలు ధాన్యాలను, మంచినీటి సౌకర్యాన్ని పక్షుల చలివేంద్రంలో ఏర్పాటు చేశామని అన్నారు. ఎండలు పెరుగు తున్నందున ఈ వేసవిలో ఉమర ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాలలో అనేక మజ్జిగ, మంచి నీటి చలివేంద్రాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. సృష్టిలో మానవాళి తో పాటు సకల జీవరాశి మనుగడ సాగించే విధంగా జీవ వైవిధ్యం కొరకు పాటు పడాలని డా. ఉమర్ ఆలీషా పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఠం సెంట్రల్ కమిటీ సభ్యులు పింగళి ఆనంద్ కుమార్, ఎన్టీవీ ప్రసాద వర్మ, లంకపల్లి అశోక్, పీఠం న్యాయ సలహాదారు మంజుల, పీఠం కమిటీ సభ్యులు రేఖా ప్రకాష్, చిర్ల వెంకట రెడ్డి మరియు పెద్ద సంఖ్యలో ట్రస్ట్ కార్యకర్తలు పాల్గొన్నారు.